గ్రామాల్లో కుక్కలు.. గురుకులాల్లో ఎలుకలు

- రైతుభరోసా లేదు.. తులం బంగారం లేదు
- చెత్తకుప్పలుగా పంచాయతీలు
- సఫాయి కార్మికులకు జీతాల్లేవ్
- సీజనల్‌తో పడకేస్తున్న పల్లెలు
- ప్రభుత్వానికి చీమకుట్టినట్టూ లేదు
- కేసీఆర్ పాలనలో ఇట్లే ఉండేదా?
- కాంగ్రెస్‌వి కోతలు.. ఎగవేతలు
- హామీలన్నీ ఎగ్గొడుతున్న మోసకారి ప్రభుత్వం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరులో మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు

సిద్దిపేట, ఆగస్టు 10: గ్రామాల్లో కుక్కలు కరుస్తున్నాయి.. గురుకులాల్లో ఎలుకలు కొరుకుతున్నాయి.. కేసీఆర్ పాలనలో పరిస్థితి గిట్లనే ఉన్నదా? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్‌ది ఎగవేతలు, కోతల ప్రభుత్వమని విమర్శించారు. ఎన్నిలప్పుడు ఆరు గ్యారెంటీలతో పాటు అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత కాంగ్రెస్ సర్కారు ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. శనివారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీలో ఆయన మాట్లాడారు. రైతు భరోసా, కల్యాణలక్ష్మి తులం బంగారం మాటలకే పరిమితమైందని విమర్శించారు. రూ.4 వేల పెన్షన్ దేవుడెరుగు.. ఉన్న పెన్షన్‌రాక రెండు నెలలు అయిందని.. ముసలోళ్లు గోసపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 8 నెలలుగా కల్యాణలక్ష్మి చెక్కులు రావడంలేదని, మధ్యాహ్న భోజన కార్మికులకు, గురుకులాల్లో పని చేసే కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని మండిపడ్డారు. గ్రామాలన్నీ చెత్తకుప్పలుగా మారాయని, ట్రాక్టర్ డీజిల్‌కూ పైసల్లేవని, సఫాయి కార్మికులకు జీతాల్లేవని.. జీపీల్లో నిధులే లేవని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు చెవుటోని ముందు శంఖం ఊదినట్టుందని ఎద్దేవా చేశారు. పారిశుధ్య నిర్వహణ లేక సీజనల్ వ్యాధులతో పల్లెలు పడకేస్తున్నా.. ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. అంతకుముందు సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరులో పారిశుద్ధ్య కార్మికులు తమకు 7 నెలలుగా జీతాలులేవని మాజీ మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, నాయకులు పాల సాయిరాం, కామిని శ్రీనివాస్, గుండు భూపేశ్, కుంభాల ఎల్లారెడ్డి, మట్టె బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుక్కకాటుకు ప్రభుత్వానిదే బాధ్యత

హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో నమోదవుతున్న కుక్కకాటు సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబసభ్యులకు, గాయపడినవారికి నష్టపరిహారం చెల్లించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ దవాఖానల ద్వారా కుక్కకాటు బాధితులకు తక్షణ వైద్యం అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. యాంటీ రేబిస్ మందులు అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, దవాఖానల్లో అందుబాటులో ఉంచాలని శనివారం ఒక ప్రకటనలో సూచించారు. వీధికుక్కల నియంత్రణ కోసం సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని, క్రమం తప్పకుండా మానిటర్ చేస్తూ సంఖ్య పెరగకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఒక్కరోజే వరంగల్ ఎంజీఎంలో పసికందు మృతదేహాన్ని కుక్కలు పీక్కతినడం, నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో దివ్యాంగ చిన్నారి మర్మాంగాలపై కుక్కలు దాడి చేయడం, రంగారెడ్డి జిల్లాలో చిన్నారి కుక్కల దాడిలో గాయపడి దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందడం వంటి హృదయవిదారక ఘటనలు జరిగినా ప్రభుత్వం చలించకపోవడం అమానవీయమని పేర్కొన్నారు. కుక్కల దాడుల్లో మనుషులు చనిపోవడాన్ని ఒక సాధారణ అంశంగా ప్రభుత్వం భావిస్తుండటం దుర్మార్గమని మండిపడ్డారు. కుక్కకాటు కేసులు నమోదైన మొదట్లోనే తగిన చర్యలు తీసుకొని ఉంటే గడిచిన ఎనిమిది నెలల్లో 343 కుక్కకాటు సంఘటనలు జరిగి ఉండేవి కావని పేర్కొన్నారు. రాష్ట్రంలో 3,79,156 వీధికుక్కలు ఉన్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హైకోర్టుకు తెలిపిందని, వీటి సంఖ్య రెట్టింపు ఉంటుందని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పల్లెప్రగతి, పట్టణప్రగతి కార్యక్రమాలు నిలిపివేయడం వల్ల పారిశుధ్య నిర్వహణ పడకేసిందని, చెత్తాచెదారం పేరుకుపోయి వీధికుక్కల బెడద మరింత ఎక్కువైందని ఆందోళన వ్యక్తంచేశారు. మున్సిపల్ పట్టణాల్లో పురపాలక శాఖ వైఫల్యం వల్ల వీధికుక్కల నియంత్రణ లేకుండా పోయిందని విమర్శించారు. సరైన నిధుల కేటాయింపు లేక కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేసే వ్యవస్థ కూడా సరిగా పనిచేయడం లేదని, దీనివల్ల వీధికుక్కల సంతానం విపరీతంగా పెరిగిపోయిందని పేర్కొన్నారు. ఇప్పటికే పలుమార్లు హైకోర్టు కూడా హెచ్చరికలు జారీ చేసినా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వదలడం లేదని మండిపడ్డారు.

కుక్కల నుంచి ప్రజలను కాపాడండి

- ప్రాణాలు తీస్తున్నా చర్యలేవి ?
- 5 లక్షల పరిహారమివ్వండి
- ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహకు ఏఐసీసీ సభ్యుడు జీ నిరంజన్ లేఖ

హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కుక్కల దాడుల్లో చిన్నారులు, వృద్ధులు చనిపోతున్నారని ఏఐసీసీ సభ్యుడు జీ నిరంజన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఇటువంటి ఘటనలు అనేకం వెలుగులోకి వస్తున్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తూ శనివారం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహకు లేఖ రాశారు. శునకాల దాడిలో మూడు వారాల క్రితం నాలుగేండ్ల బాలుడు చనిపోయాడని, వరంగల్ ఎంజీఎంలో అప్పుడే పుట్టిన శిశువుపై వీధికుక్కలు దాడిచేసి చంపేశాయని లేఖలో గుర్తు చేశారు. ఈ వరుస ఘటనలపై స్పందించిన హైకోర్టు దీనిని సుమోటోగా తీసుకుని శునకాల బారి నుంచి రాష్ట్రాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు. వరంగల్ ఎంజీఎం దవాఖానలో కుక్కలు ఇష్టారాజ్యంగా తిరుగుతున్నా వాటిని నియంత్రించడంలో అధికారులు, సిబ్బంది, సెక్యూరిటీ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. దీనిపై ప్రభుత్వం విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల బెడదను నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి శునకాలను ఏరిపారేయాలని సూచించారు. కుక్కల దాడిలో మరణించిన వారికి రూ.5 లక్షల నష్టపరిహారం చెల్లించాలని నిరంజన్ డిమాండ్ చేశారు.

పిచ్చికుక్క స్వైర విహారం

యాచారం, ఆగస్టు 10: రంగారెడ్డి జిల్లా యాచారంలో శనివారం పిచ్చి కుక్క స్వైరవిహారం చేసి ఐదుగురిపై దాడి చేసింది. ఎల్లమ్మగుడి కాలనీకి చెందిన ముగ్గురు చిన్నారులు లడ్డు, లోకేశ్, ఎంజిలీనాలపై దాడి చేసింది. మేడిపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు నరసింహాచారి, యాచారానికి చెందిన స్వాతిపై దాడి చేయగా స్వల్పంగా గాయపడ్డారు. స్థానికులు కర్రలతో పిచ్చికుక్కను తరిమేశారు. కుక్కకాటు బాధితులను ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందించారు.

'సుంకిశాల'పై విచారణకు వెనుకడుగు ఎందుకు?

మొదటిపేజీ తరువాయి...

ప్రభుత్వాన్ని ఎవరు, ఎందుకు ఆపుతున్నారని ప్రశ్నించారు. ఈ మొత్తం వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించేందుకు ప్రభుత్వం ఎందుకు వెనుకంజ వేస్తున్నదని కేటీఆర్ నిలదీశారు. ఈ మొత్తం ప్రమాదాన్ని చిన్నదిగా కప్పిపుచ్చే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారో, దీనికి బాధ్యులు ఎవరో తెలపాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని కేటీఆర్ శనివారం ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

'సుంకిశాల' బాధ్యత మెఘాదే

- ప్రభుత్వం కావాలనే దాచిపెట్టింది
- ప్రజాధనం, ప్రాణాలతో సర్కార్, మెఘా ఆటలాడుతున్నయ్
- బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి

హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ) : సుంకిశాల ప్రాజెక్టు ప్రమాదం బాధ్యత నిర్మాణ సంస్థ మెఘాదేనని బీజేపీ శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి చెప్పారు. అసెంబ్లీలోని బీజేఎల్పీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. సుంకిశాల ప్రాజెక్టులో ఈ నెల 2న ఉదయం ప్రమాదం జరిగిందని, అప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. నాసిరకం నిర్మాణం వల్లే ప్రమాదం జరిగినట్టు అధికారులు చెప్తున్నారని, గత ప్రభుత్వ తప్పిదం వల్లే జరిగిందని చెప్పి మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్‌రెడ్డి తప్పించుకుంటున్నారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉన్న మున్సిపల్ శాఖ పరిధిలోకి వస్తుందని, అయినా ప్రాజెక్టు నిర్మాణ నాణ్యతను కొత్త ప్రభుత్వం ఎందుకు పర్యవేక్షించలేదని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్‌రెడ్డి వైఫల్యమని విమర్శించారు. ప్రాజెక్టులన్నీ ఒక్క కంపెనీకే కట్టబెడుతున్నారంటూ గతంలో కాంగ్రెస్ విమర్శించిందని, ఇప్పుడు కాంగ్రెస్ అదేపని చేస్తున్నదని ఆరోపించారు. అమృత్ పథకం కింద కేంద్రం ఇచ్చిన పనులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మెఘా సంస్థకు కట్టబెట్టిందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో నిర్మించబోయే కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టును కూడా ఆ కంపెనీకి ఇస్తారనే ప్రచారం జరుగుతున్నదని తెలిపారు. సుంకిశాల ప్రాజెక్టు పాక్షికంగా కూలిన ఘటనను గోప్యంగా ఉంచడంలో బాధ్యులెవరో తేల్చి, వారిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి, ప్రమాద విషయాన్ని మెఘా కంపెనీ ప్రభుత్వం దృష్టికి తెచ్చిందా? లేదా? అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని, ఘటనపై న్యాయ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.

బీసీ సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

కులగణన చేపట్టకుంటే అగ్నిగుండమే

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

కాచిగూడ, ఆగస్టు 10: తెలంగాణలో కులగణన చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రం అగ్ని గుండమే అవుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం హెచ్చరించారు. హైదరాబాద్ శనివారం బీసీ సంఘాలు, కుల సంఘాలతో ఏర్పాటైన సమావేశంలో సత్యం మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను పెంచకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఎంపీ ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో అడ్డుకుంటామని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఆనాడు ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కార్యక్రమంలో జీ మల్లేశ్‌యాదవ్, నందగోపాల్, రామకృష్ణ, ఉదయ్‌నేత తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచకుంటే అల్లకల్లోలమే

- రాష్ట్ర సర్కారు నిర్లక్ష్యంపై ఐక్యపోరాటం
- 42 %బీసీ రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే
- ఆర్ కృష్ణయ్య సహా బీసీ ప్రజాప్రతినిధులు
- హైదరాబాద్ ధర్నాచౌక్‌లో బీసీల సత్యాగ్రహ దీక్ష

ధర్నాచౌక్‌లో బీసీ సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం తెలుపుతున్న ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, ఆర్ కృష్ణయ్య, మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, వినయ్‌భాస్కర్ తదితరులు

చిక్కడపల్లి, ఆగస్టు10: స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేంత వరకు పోరాడుదామని పలువురు బీసీ నేతలు, ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను కచ్చితంగా అమలు చేయాలని వారంతా ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. బీసీ జనసభ, హిందూ బీసీ మహాసభ, సోషల్ జస్టిస్ పార్టీ, ఆలిండియా ఓబీసీ జాక్ తదితర బీసీ సంఘాల ఆధ్వర్యంలో సమగ్ర కుల జనగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం శనివారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో బీసీల సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకపోతే రాష్ట్రం అల్లకల్లోలం అవుతుందని బీసీ నేత, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడంలో రేవంత్‌రెడ్డి సర్కారు నిర్లక్ష్యం చూపుతుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 2 కోట్ల మంది బీసీలకు వ్యతిరేకంగా పోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని స్పష్టం చేశారు. బీసీల లెక్కలు తీస్తే రాజ్యాధికారం వారికే పోతుందని పాలకుల్లో భయం పట్టుకుందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర విమర్శించారు. కాంగ్రెస్ హామీ మేరకు స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తనకు సీఎం కంటే బీసీలే ముఖ్యమని, అవసరమైతే బీసీల కోసం పదవులు త్యాగం చేయడానికైనా సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడి ఉండాలని కోరారు. కాంగ్రెస్ బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సమగ్ర కుల జనగణన చేపట్టాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకపోతే ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతుందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేంత వరకు పోరాడాలని మాజీ ప్రభుత్వ విప్ వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. సాయంత్రం రాజారాం యాదవ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఇతర బీసీ నేతలకు ఆర్ కృష్ణయ్య నిమ్మరసం ఇచ్చి వారి దీక్షను విరమింపజేశారు. కార్యక్రమంలో బీసీ నేతలు డాక్టర్ వినయ్‌కుమార్, జస్టిస్ చంద్రకుమార్, జాజుల శ్రీనివాస్‌గౌడ్, జూలూరి గౌరీశంకర్, ముఠా జయసింహ తదితరలు హాజరయ్యారు.

జనగామ జిల్లా చిల్పూరు మండలం శ్రీపతిపల్లిలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డిని ముందస్తు అరెస్టు చేస్తున్న పోలీసులు

శ్రీపతిపల్లిలో బీఆర్ఎస్ నేత అరెస్ట్

- ఎమ్మెల్యే కడియం శ్రీహరిని అడ్డుకుంటారనే అదుపులోకి
- గ్రామదేవతకు కొండా దంపతుల మొక్కు చెల్లింపు వాయిదా
- ముందస్తు అరెస్టులతో ఉద్రిక్తత

జనగామ, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): జనగామ జిల్లా చిల్పూరు మండలం శ్రీపతిపల్లి మాజీ సర్పంచ్ ప్రత్యూషరెడ్డి భర్త, బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి సహా మరో ఇద్దరు నాయకులను శనివారం పోలీసులు ముందుస్తుగా అదుపులోకి తీసుకోవడం ఉద్రిక్తతకు దారితీసింది. మంత్రి కొండా సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఐదేండ్ల క్రితం శ్రీపతిపల్లి మాజీ సర్పంచ్ ప్రత్యూషామనోజ్‌రెడ్డి ఇంట్లో సినిమాషూటింగ్ చేశారు. ఆ సమయంలో గ్రామ దేవతకు రూ.6 లక్షల బంగారు ఆభరణాలు బహూకరిస్తామని కొండా దంపతులు అప్పట్లో హామీ ఇచ్చారు. శుక్రవారం దుర్గామాతకు ఆభరణాలు సమర్పించి మొక్కు చెల్లించుకోవాల్సి ఉండగా వారి పర్యటన రద్దయింది.

స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి.. కొండా దంపతులను అడ్డుకున్నారని మనోజ్‌రెడ్డి ఓ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయగా వైరల్ అయింది. మాతృవియోగం చెందిన శ్రీపతిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేశ్ కుటుంబాన్ని పరామర్శించేందుకు శనివారం కడియం శ్రీహరి గ్రామ పర్యటన ఖరారైంది. ఈ క్రమంలో కడియంను బీఆర్‌ఎస్ నాయకులు ప్రశ్నించే అవకాశం ఉన్నదనే సమాచారంతో పోలీసులు మనోజ్‌రెడ్డితోపాటు స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రంగు హరీశ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పంగా సురేశ్‌ను ముందుస్తుగా అదుపులోకి తీసుకొని గృహ నిర్బంధం చేశారు. ఆ తర్వాత ఈ ముగ్గురిని రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మనోజ్‌రెడ్డిని అన్యాయంగా అరెస్టు చేశారని, ఆయనకు ఏమైనా హాని జరిగితే కడియం శ్రీహరి బాధ్యత వహించాల్సి వస్తుందని అతని భార్య ప్రత్యూషరెడ్డి మాట్లాడిన ఓ వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. దీంతో పోలీసులు మనోజ్ రెడ్డి, రంగు హరీశ్, పంగా సురేశ్‌ను చిల్పూరు పోలీస్‌స్టేషన్‌లో బైండోవర్ చేసి విడుదల చేశారు. కడియం ఒత్తిడితోనే బీఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేసి ఇబ్బంది పెట్టారని ఆరోపిస్తూ గ్రామస్థులు పోలీసులకు వ్యతిరేకంగా ఆందోళనకు దిగడంతో స్థానికంగా కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొన్నది.

బీఆర్ఎస్‌తో విలీన చర్చలు అబద్ధం

కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): బీజేపీలో బీఆర్‌ఎస్ విలీనం పై చర్చలు జరుగుతున్నాయని వస్తున్న వార్తలను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్ కొట్టిపడేశారు. శనివారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత బెయిల్‌కు, బీజేపీకి సంబంధం లేదని, కోర్టు విషయాలను పార్టీతో ముడిపెట్టవద్దని కోరారు. ప్రస్తుతం కేంద్ర నిధులతోనే పంచాయతీలు నడుస్తున్నాయని తెలిపారు. పంచాయతీలకు కేంద్రమే నిధులు ఇస్తున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఇప్పటికైనా చెప్పడం శుభ పరిణామమని పేర్కొన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల భూముల కొనుగోలు దందా బాధ్యతను ఓ కాంగ్రెస్ నేతకు అప్పగించారని విమర్శించారు. కాంగ్రెస్‌లో లుకలుకలు మొదలయ్యాయని చెప్పారు.వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారని ఆరోపించారు. ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో అసదుద్దీన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ బోర్డు భూములను ఎంతమంది పేద ముస్లింలకు ఇచ్చారో చెప్పగలరా? అని నిలదీశారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందితే వాస్తవాలన్నీ బయటకు వస్తాయని చెప్పారు.

త్రిశంకు స్వర్గంలో టీవీవీపీ!

- ఇప్పటికీ సొసైటీగానే కొనసాగింపు
- వేతనాల జాప్యంతో 7 వేల మంది ఉద్యోగుల అవస్థలు
- 'డైరెక్టరేట్'గా మార్పుపై ప్రభుత్వం పూటకో మాట
- గతంలో చివరి దశకు తీసుకొచ్చిన బీఆర్ఎస్ సర్కారు

హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): వైద్య సిబ్బందియందు తెలంగాణ వైద్య విధాన పరిషత్తు (టీవీవీపీ) సిబ్బంది వేరయా.. వినడానికి విచిత్రంగా ఉన్నా ఇదే నిజం. టీవీవీపీ ఉద్యోగులు ఇప్పటికీ సొసైటీ కిందే ఉన్నారు. దీంతో సమయానికి వేతనాలు అందక, పదవీ విరమణ ప్రయోజనాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకటో తేదీనే జీతాలు వేస్తున్నామని ప్రభుత్వం చెప్తున్నా.. టీవీవీపీ ఉద్యోగులకు మాత్రం దక్కని పరిస్థితి. ఈ నెలలో శనివారం నాటికీ ఉద్యోగులకు వేతనాలు అందలేదు. సోమవారం (12న) వారి ఖాతాల్లో జమ చేస్తామని అధికారులు చెప్తున్నారు. ప్రతి నెల మిగతా వైద్యసిబ్బందికన్నా వారం పదిరోజులు ఆలస్యంగా వేతనాలు అందుతున్నాయి. వైద్యారోగ్యశాఖ పరిధిలో అనేక విభాగాలు ఉండగా.. ప్రధానంగా డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ (డీపీహెచ్), డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ), టీవీవీపీ పనిచేస్తున్నాయి. ప్రస్తుతం టీవీవీపీ కింద సుమారు 7 వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారు. తమను ప్రభుత్వ పరిధిలోకి తీసుకొని డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ (డీఎస్‌హెచ్)గా మార్చాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఫైల్ చివరి దశలో ఉన్నా.. నిర్ణయం తీసుకోవడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తున్నది.ఓవైపు టీవీవీపీని డీఎస్‌హెచ్‌గా మారుస్తామని చెప్తూనే.. మరోవైపు టీవీవీపీని, డీపీహెచ్‌ను విలీనం చేస్తామని, వైద్యసేవలన్నింటినీ ఒకే గొడుగు కిందికి తెచ్చి కొత్త డైరెక్టరేట్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెప్తుండటంతో ఉద్యోగులు త్రిశంకు స్వర్గంలో ఊగిసలాడుతున్నారు.

చివరి దశకు ఫైల్..

ఉమ్మడి రాష్ట్రంలో ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు 1987 మార్చి 1న ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్తు (ఏపీవీవీపీ) ఏర్పాటయ్యింది. రాష్ట్ర విభజన అనంతరం టీవీవీపీగా ఆవిర్భవించింది. మొదటి నుంచీ సొసైటీగానే కొనసాగుతున్నది. మిగతా వైద్యసిబ్బందితో సమానంగా సేవలు అందిస్తున్నా.. తమకు వారితో సమానంగా వేతనాలు, పదవీ విరమణ ప్రయోజనాలు అందటం లేదని, ప్రభుత్వంలో విలీనం చేయాలని టీవీవీపీ సిబ్బంది కోరుతున్నారు. ఏపీలో గత ఏడాది ఆగస్టులో ఏపీవీవీపీని ప్రభుత్వం డీఎస్‌హెచ్‌గా మార్చింది. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుడు టీవీవీపీని ప్రభుత్వంలో విలీనం చేయటంపై సెప్టెంబర్‌లో కమిటీని నియమించింది. దీనికి డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ చైర్మన్‌గా, డీఎంఈ, డీపీహెచ్ సభ్యులుగా, టీవీవీపీ కమిషనర్ సభ్య కార్యదర్శిగా వ్యవహరించారు. ఈ కమిటీ పలు దఫాలుగా చర్చలు జరిపిన అనంతరం ప్రభుత్వానికి నవంబర్‌లో నివేదిక అందజేసింది. టీవీవీపీని డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా మార్చాలని సిఫారసు చేసింది. ఉద్యోగులకు సంబంధించిన ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని సూచించింది. కొత్త ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ తుది నిర్ణయం తీసుకోలేదు. నివేదికను అమలు చేయాలంటూ టీవీవీపీ ఉద్యోగులు ప్రభుత్వం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా.. అదిగో, ఇదిగో అంటూ కాలయాపన చేస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డీఎస్‌హెచ్ ఏర్పాటు చేయాలని, సమయానికి వేతనాలు అందించాలని కోరుతున్నారు.

కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను	వరుడు కావలెను
★రెడ్డి:32 Yrs, 5.8", M.Tech, జాబ్ & బిజినెస్, 27L PA, ప్రాపర్టీ 20 Cr వరుడికి తగిన వధువు కావలెను. 7207930999	★రెడ్డి: 26 Yrs, 5.6", B.Tech, MS, SWE, USA, 200K P/A, (60 Cr Property) గల వధువుకి వరుడు కావలెను. 9030315599
★రెడ్డి:28Yrs, 6Ft, MBBS, MD, Doctor, ప్రాపర్టీ 50Cr వరుడికి Any Well Settled వధువు కావలెను. 9010051444	★రెడ్డి: 25 Yrs, 5.5", M.Tech, SWE, Hyd, 90,000 P/M. Well Settled వధువుకి వరుడు కావలెను. 9246960888
★కాపు:27Yrs, 5.8", B.Tech., సాఫ్ట్‌వేర్, 28 Lakhs PA, వరుడికి తగిన వధువు కావలెను. 9246960888	★బ్రాహ్మణ: 25 Yrs, 5.4", MBA Research Analyst, Hyd. 80,000 P/M గల వధువుకి వరుడు కావలెను. 9248064777
★మున్నూరుకాపు: 29 Yrs, 5.8", M.Tech, (IIIT), సాఫ్ట్‌వేర్, 20 Lakhs PA వరుడుకి తగిన వధువు కావలెను. 9248064777	★కాపు: 24Yrs, 5.4", M.Tech(IIT), SWE, Hyd, 12 Lakhs P/A గల వధువుకి వరుడు కావలెను. 9701960229
★పద్మశాలి: 28 Yrs, 5.9", B.Tech, సాఫ్ట్‌వేర్, 11 Lakhs PA, వరుడికి తగిన వధువు కావలెను. 9030315599	★మున్నూరుకాపు: 26 Yrs, 5.5", B.Tech, SWE, Hyd, 10 Lacs P/A గల వధువుకి వరుడు కావలెను. 9010051444
★గౌడ: 28 Yrs, 5'10", B.Tech, సాఫ్ట్‌వేర్, 14 Lakhs PA, ప్రాపర్టీ 5Cr వరుడికి తగిన వధువు కావలెను. 9701960229	★పద్మశాలి: 26 Yrs, 5.6", B.Tech, SWE, Hyd, 8 Lacs P/A గల వధువుకి వరుడు కావలెను. 7207930999
★మాల: 28 Yrs, 5'9" B.Tech (IIT), సాఫ్ట్‌వేర్, 50 Lakhs PA వరుడికి తగిన వధువు కావలెను. 9248064777	★CASTE NO BAR: 25 Yrs, 5.4", B.Tech, Sr. Design Engineer, Banglore, 25 Lacs P/A గల వధువుకి వరుడు కావలెను. 9701960229
★మాదిగ: 28Yrs, 5'7" B.Tech, సెంట్రల్ గవర్నమెంట్ జాబ్, 24 Lakhs PA వరుడికి తగిన వధువు కావలెను. 9246960888	★హిందు-మాల: 29Yrs, 5.2", B.Tech, M.S USA, SWE, USA, 110K P/A గల వధువుకి వరుడు కావలెను. 9246960888
★CASTE NO BAR: 36 Yrs, 5'7", M.Tech (IIT), సాఫ్ట్‌వేర్, 46 Lakhs PA, వరుడికి తగిన వధువు కావలెను. 9010051444	★హిందు-మాదిగ: 26 Yrs, 5.5", MBA, HR Manager, Hyd, 40,000 P/M గల వధువుకి వరుడు కావలెను. 9248064777
★II Match- CASTE NO BAR: 36 Yrs 5'9", B.Sc, సాఫ్ట్‌వేర్, 40 Lakhs PA వరుడికి తగిన వధువు కావలెను. 7207930999	★యాదవ-CASTE NO BAR: 2nd Match: 35Yrs, 5.4", B.Tech, SWE, Hyd, 24 Lacs P/A గల వధువుకి వరుడు కావలెను. 9030315599

వేదికలు

★గౌడ: వధూవరుల పరిచయ వేదిక: 25.08.2024న ఉ.10గం. నుండి మ.2 గంటల వరకు. సెంట్రల్ బ్యాంక్ కాలనీ, ఎల్.బి.నగర్, హైదరాబాద్. ఫోన్: 9391198332

★విశ్వబ్రాహ్మణ: వధూవరుల పరిచయ వేదిక: 25.08.2024న మ.2.00 గంటల నుండి సా. 6.00 గంటల వరకు. సెంట్రల్ బ్యాంక్ కాలనీ, ఎల్.బి.నగర్, హైదరాబాద్. ఫోన్: 9391198332

★ముదిరాజ్: వధూవరుల పరిచయ వేదిక: 01.09.2024న ఉ.10.00 గంటల నుండి మ. 2.00 గంటల వరకు. సెంట్రల్ బ్యాంక్ కాలనీ, ఎల్.బి.నగర్, హైదరాబాద్. ఫోన్: 9391198332

వేదికలు

★ పద్మశాలి: వధూవరుల పరిచయ వేదిక: 01.09.2024న మ.2.00 గంటల నుండి సా. 6.00 గంటల వరకు. సెంట్రల్ బ్యాంక్ కాలనీ, ఎల్.బి.నగర్, హైదరాబాద్. ఫోన్: 9391198332

వధువు కావలెను

★ మున్నూరు కాపు: Groom 30/ 5"10" డిగ్రీ బిజినెస్ (DRP)1 Lack PM. Seeks Bride మున్నూరు కాపు/CNB, Ph: 9391198332.

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857